హిందూ దేవాదాయ ధర్మదాయశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# శ్రీశ్రీశ్రీ గూగూడు కుళ్ళాయిస్వామి దేవస్థానము

## బ్రహ్మోత్సవముల ఆహ్వానము

**గూగూడు గ్రామం, నార్పల మండలం, అనంతపురము జిల్లా.**

**26-07-2023 బుధవారం**

## చిన్నసరిగెత్తు

**28-07-2023 శుక్రవారం**

## పెద్ద సరిగెత్తు



శ్రీ కుళ్ళాయిస్వామి



శ్రీ కుళ్ళాయిస్వామి దేవస్థానము




శ్రీ ఆంజనేయస్వామి

భక్తాగ్ర గణ్యులారా!

శ్రీ శోభకృతు నామ సంవత్సర శుద్ధ విదియ బుధవారం సరియగు 19-07-2023 వ తేది మొదలు సోమవారం సరియగు 31-07-2023 వ తేది వరకు శ్రీస్వామి వారి తిరునాళ్ళ మహోత్సవములు జరుపబడును. కావున భక్తాదులెల్లరు ఈ కార్యక్రమములో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించి స్వామి అనుగ్రహమునకు పాత్రులు కావలయునని కోరుచున్నాము.

# బ్రహ్మోత్సవ కార్యక్రమ వివరములు

| తేది | వారములు | కార్యక్రమములు |
|---|---|---|
| 19-07-2023 | బుధవారము | శ్రీ స్వామి వారి ప్రథమ దర్శనము |
| 20-07-2023 | గురువారము | శ్రీ స్వామి వారి నిత్యపూజ నివేదన |
| 21-07-2023 | శుక్రవారము | శ్రీ స్వామి వారి అగ్నిగండము ఏర్పరుచుట |
| 22-07-2023 | శనివారము | శ్రీ స్వామి వారిని నిలుపుట |
| 23-07-2023 | ఆదివారము | శ్రీ స్వామి వారి నిత్యపూజ నివేదన |
| 24-07-2023 | సోమవారము | శ్రీ స్వామి వారి ఐదవ సరిగెత్తు |
| 25-07-2023 | మంగళవారము | శ్రీ స్వామి వారి నిత్యపూజ నివేదన |
| 26-07-2023 | బుధవారము | శ్రీ స్వామి వారి ఏడవ చిన్నసరిగెత్తు రాత్రికి దేవుని మెరవణి |
| 27-07-2023 | గురువారము | శ్రీ స్వామి వారి నిత్యపూజ నివేదన, విడిదినము |
| 28-07-2023 | శుక్రవారము | శ్రీ స్వామి వారి గ్రామోత్సవం, పెద్దసరిగెత్తు రాత్రికి దేవుని మెరవణి అగ్నిగుండ ప్రవేశము |
| 29-07-2023 | శనివారము | శ్రీ స్వామి వారి అగ్నిగుండ ప్రవేశం సా॥ 4-00 గం॥లకు జలధికి పోవుట |
| 31-07-2023 | సోమువారము | శ్రీ స్వామి వారి చివరి దర్శనము |

## ఉత్సవ విశేషములు

1. 22-07-2023వ తేది నుండి 28-07-2023వ తేది వరకు ఉదయము 6-00 గం॥ల నుండి రాత్రి 9-00 గం॥ల వరకు స్వామి వారిని దర్శించుకోవచ్చును
2. శ్రీ స్వామి మెరవని సమయములో నాదస్వర వాయిద్యము ఒక ప్రత్యేకమైన వీనుల విందుగా నుండును.
3. దేవాలయము పంచరంగుల విద్యుత్ దీపాలతో చూచుటకు మనోహరముగా వుండును.
4. 28-07-2023 తేది శుక్రవారము రాత్రి స్వామి వారి గ్రామోత్సవము.తదుపరి 29-07-2023వ తేది శనివారము ఉదయం మరియు సాయంత్రము శ్రీ స్వామి వార్లు మరియు భక్తులు ఆగ్నిగుండ ప్రవేశము అత్యంత ఆకర్షణీయముగా వుండును.

## ఆలయ చరిత్ర

పూర్వం నాలుగువందల సంవత్సరాల క్రితం గూగూడు గ్రామానికి దగ్గరలో చెన్నకేశవస్వామి ఆలయం ఉండేది. ఆ దేవాలయము వద్ద చంద్రాయుని పేట అనే కుగ్రామం కూడా ఉండేది. ఈ గ్రామం కంసల వీధిలో నివాసముంటున్న విశ్వబ్రాహ్మణులైన రామాచారి మరియు లక్షణాచారి అనే యిరువురుసోదరులుండే వారు. ఆ సోదరు లిద్దరు షరాబు పనిలో శిల్పకళా నైపుణ్యంలో మంచి సిద్ధహస్తులుగా పేరు గాంచిరి. వీరిరువురు ఒక ధృడ సంకల్పంతో తమ జీవితకాలంలో ఏదైన ఒక మహత్తరమైన పనిని జన్మాంతం గుర్తుండి పోయే విధంగా చేయాలని నిశ్చయించుకున్నారు. వారు పంచ లోహములతో ఒక పీరు (పంజా లేక స్వామి) ను తయారుచేశారు. తయారు చేసినప్పటి నుంచి ఆ విశ్వబ్రాహ్మణ సోదరిద్దరికి కష్టాలు ప్రారంభమయ్యాయి. దీనికి తోడు ఈ గ్రామం అగ్నికి ఆహుతయ్యింది. రాబోవు భవిష్యత్‌లో తమకు ఇంకెన్ని అష్టకష్టాలు దాపరిస్తాయోనని భ్రమించిన ఆ ఇద్దరు పీరు (పంజా లేక స్వామి) అచ్చిరాలేదని గ్రహించి గ్రామానికి దక్షిణవైపు రెండు కిలోమీటర్ల దూరంలో వున్న గంగనపల్లికి సమీపంలో వున్న దిగుడు బావిలో పడేశారు.

ఆ తరువాత కొంత కాలానికి గూగూడు గ్రామానికి చెందిన రెడ్డి కులస్థులైన శ్రీ తిరుమల కొండన్న అనే గొర్రెల కాపరి బావి సమీపంలోని వెళ్ళారులప్పుడు ఎండాకాలం కావడంతో దప్పిక ను తీర్చుకొనేందుకు నీటిని దోసిలోకి తీసుకొని త్రాగుచుండగా, ఆ సమయంలో పీరు కనిపించింది. ఆ పీరు కొండన్నతో మాట్లాడుతూ నన్ను తీసుకొని పోయి గూగూడు గ్రామంలో స్థాపించి పూజిస్తే అన్ని కులాల వారి ఆరాధ్య దైవంగా వెలుగొందుతూ కోరిన కోర్కెలు తీర్చుతానని భోదించింది. ఈ మాటలకు అబ్బురపడిన కొండన్న తేరుకొని పురుగు పరుగున గూగూడు గ్రామమునకు వచ్చినాడు. ఈ సమయములో గూగూడు గ్రామంలో మొహరం ఉత్సవాలు జరుగుతున్నాయి. గొర్రెల కాపరి కొండన్న ఈ పీరును కొందరు గ్రామ పెద్దలకు చూపాడు. అప్పుడు మొహరం ఉత్సవాల్లో కొండన్నకు దొరికిన పీరును కూడా ఊరేగింపు జరిపారు. కుహాళ్ళ పేరు వున్న ఈ పీరుకు క్రమేపీ కుళ్ళాయి స్వామిగా పూజా కార్యక్రమాలు నిర్వహించబడుచున్నది కొండన్న మరణాంతరము ఆయన వంశీయులే ఇప్పటికీ శ్రీ కుళ్ళాయిస్వామి పీరును ఎత్తుకొని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.